అమ్మవారి పాట (షోడశోపచారములతో)

శ్రీమాతా  శ్రీలలితా శ్రీ చక్రరాజనిలయా
మాతల్లి మంగళాంగి మానస పూజలు గొనుమా!

||చ||  అఖిలలోక రక్షకీ ఆవాహనమిదే నీకు
శరణాగత రక్షకి సింహాసనమిదో నీకు

||చ||  పాతక సంహారిణీ పాద్యమిదో పాదములకు
అమరసేవిత త్రిపుర సుందరి అర్ఘ్యమిదో హస్తములకు

||చ|| ఆదిలక్ష్మి కామేశ్వరి ఆచమనంబిదో నీకు
మహేశ్వరి మహాదేవి మధుపర్కంబిదో నీకు

||చ|| సర్వేశ్వరి సిద్ధేశ్వరి స్నానమునకు జలములివిగో
విశ్వేశ్వరి విశాలాక్షి వస్త్రయుగ్మంబిదో నీకు

||చ|| యతిమునీంద్ర దేవ పాలిని యజ్ఞోపవీతంబిదో నీకు
చంద్రశేఖర అర్ధాంగి చందనంబిదో నీకు

||చ|| పరమేశ్వరి పార్వతీదేవి పుష్పమాలికలివిగో నీకు
అతిదయాపరి అన్నపూర్ణ అగరు ధూపం బిదో నీకు

||చ||  శ్రీరాజరాజేశ్వరీ శ్రీమాత గాయత్రీ
సుమంగళి సువాసిని పసుపు కుంకుమలందుకొమ్మ

||చ|| కరుణాకరి కల్యాణి కర్పూరదీపంబిదో నీకు
నారాయణి నాదరూపిణి నైవేద్యంబిదో నీకు

||చ|| దాక్షాయణి దైత్యహంత్రి తాంబూలంబిదో నీకు
నీరజాక్షి కామాక్షి నీరాజనమిదో నీకు

||చ|| మారకోటి సుందరాంగి మంత్రపుష్పం బిదో నీకు
ఆదిలక్ష్మి అమ్మ నీకు ఆత్మప్రదక్షిణమిదిగో నీకు